మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 04  శుక్రవారం  30 - 05 - 2025  పేజీలు: 8  వెల: 4


## జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



3లో..

### పాక్‌లో బహిరంగంగా
## ఉగ్రవాదుల ప్రసంగాలు

**సైపుల్లా కసూరి భారత్‌పై విద్వేషపూరిత ప్రసంగం**




మన గళం, న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి తమ భారత వ్యతిరేకతను బహిరంగంగా ప్రదర్శించారు. ప్రభుత్వ ప్రతినిధులతో వేదికను పంచుకుంటూ భారత్‌పై విద్వేషపూరిత వ్యా

2లో..

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

**పీఓకే త్వరలోనే భారత్‌లో ఏకమవుతుందని ధీమా : రక్షణ మంత్రి**



మన గళం, న్యూఢిల్లీ : భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని

2లో..



### బెంగాల్‌లో అరాచకం
## రాజ్యమేలుతోంది

మన గళం, న్యూఢిల్లీ : బెంగాల్‌లో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. అలీపుర్‌ద్వార్‌లో నిర్వహించిన సభకు ప్రధాని హాజరయ్యారు. బెంగాల్ బీజేపీ నేతలు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బెంగాల్‌లో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలను మోదీ ప్రారంభించారు. అలీపుర్ద్వార్‌లో గ్యాస్ పంపిణీ ప్రాజెక్టుకు ప్రధాని

2లో..



# వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది



- పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది
- గతంలో ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులు
- వైసీపీ హయాంలో జే బ్రాండ్ మద్యంతో వేలమందిని చంపేశారు
- కడపలో జరుగుతున్న మహానాడు వేదిక నుంచి లోకేష్ ప్రసంగం

మన గళం, అమరావతి : టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీఅడ్రస్ లేకుండా పోయిందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోందని తెలిపారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు గెలవడం ఆల్‌టైమ్ రికార్డ్ అని అభివర్ణించారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదిక నుంచి లోకేష్ ప్రసంగించారు. టీడీపీ కార్యకర్తల పోరాటంతోనే ఈ విజయం దక్కిందని కొనియాడారు. జెండా పీకేస్తామన్నవాళ్లు అడ్రస్ లేకుండా పోయారని మంత్రి నారా లోకేష్ విమర్శించారు. వై నాట్ 175 అన్నవారికి ప్రతిపక్ష హోదా కూడా రాలేదని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. సీబీఎన్ అంటే.. అభివృద్ధి, సంక్షేమం, మనందరి ధైర్యమని ఉద్ఘాటించారు. సీబీఎన్ అంటే.. పేదల చిరునవ్వు అని తెలిపారు. గతంలో ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులు ఉండేవని చెప్పారు. తనపైనా 23 కేసులు పెట్టారు..

### బొగత వాటర్ ఫాల్స్‌కు
## పోటెత్తిన పర్యాటకులు



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణ నయాగరా బోగత జలపాతాలలో తొలకరి వరద నీరు జాలువారుతుంది.. 50 అడుగులు ఎత్తునుండి పాలధారలా జాలువరుతున్న జలపాతాలను వీక్షించేందుకు జనం పరుగులు పెడుతున్నారు..జలపాతాలలో జలకాలాడుతూ తనివితీరా ఎంజాయ్ చేస్తున్నారు. ఎండలు మండిపడే రోహిణి కార్తెలోనే రుతు పవనాల రాకతో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి.. మే నెలలో బోసిపోయి కనిపించే జలపాతాలకు జలకళ సంతరించుకుంది ఎగువ ప్రాంతాల్లోని చెత్తిస్ గడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో బొగత జలపాతాలకు జలకళ సంతరించుకుంది..

2లో..

### వల్లభనేని వంశీకి కోర్టులో
## ఊరటతో పాటు ఎదురుదెబ్బ



మన గళం, అమరావతి : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో ఈరోజు నూజివీడు కోర్టులో మిశ్రమ అనుభవాలు ఎదురయ్యాయి. వంశీని రెండోసారి పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ హనుమాన్ జంక్షన్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. గతంలో ఇదే కేసులో రెండు రోజుల పాటు వంశీని విచారించినందున, మళ్లీ కస్టడీ అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఆ సమయంలో వంశీ అస్వస్థతకు గురవడంతో విచారణ సరిగా జరగలేదని పోలీసులు వాదించినప్పటికీ, కోర్టు

2లో..

## సిట్ కస్టడీపై నేడు కోర్టు నిర్ణయం



మన గళం, విజయవాడ : లిక్కర్ స్కామ్ కేసులో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు గురువారం తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మూడు రోజులు.. అలాగే ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు గతంలో ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీరి కస్టడీ పిటిషన్‌పై సోమవారం వాదనలు

2లో..



### చంద్రబాబు పాలనపై
## విడదల రజని ఫైర్

మన గళం, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆర్థిక అభివృద్ధి పేరుతో కేవలం ఆయన అనుయాయులకే ప్రయోజనం చేకూరుతోందని, పేద, మధ్యతరగతి ప్రజల

2లో..

## మానవత్వం చాటుకున్న జగన్



మన గళం, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తాడేపల్లి సమీపంలోని వారధి వద్ద ఒక వృద్ధురాలు బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆమె రెండు కాళ్లకూ దెబ్బలు తగిలాయి. విజయవాడలోని శిశువిహార్ నుంచి తాడేపల్లికి తిరిగి వస్తున్న జగన్ ఈ ఘటనను గమనించి, వెంటనే స్పందించారు. వాహనం దిగి బాధిత మహిళతో మాట్లాడారు. బాధితురాలిని తక్షణమే ఆసుపత్రిలో

### నిందితుడికి కఠిన
## శిక్ష పడేలా చేస్తాం



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: కడప జిల్లా కంబాలదిన్నె నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీనికి కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.

2లో..

### రేషన్ షాపుల ద్వారానే
## నిత్యవసర వస్తువుల పంపిణీ



మన గళం, విజయవాడ : బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకే రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ చేపడుతున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తామన్నారు.

2లో..

## పాక్‌లో బహిరంగంగా ఉగ్రవాదుల ప్రసంగాలు

ఖ్యలు చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. లాహోర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో లష్కరే తోయిబా ఉగ్రవాది, పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సైఫుల్లా కసూరి పాల్గొని భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కాడు. పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాత్ ఈ కార్యక్రమానికి హాజరై కసూరితో పాటు వేదికపై ఆసీనులవడం గమనార్హం. పాకిస్థాన్ అణు పరీక్షల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) లాహోర్‌లో ఈ ర్యాలీని నిర్వహించింది. ఈ సభలో సుమారు 20 నిమిషాల పాటు ప్రసంగించిన సైఫుల్లా కసూరి భారత్‌పై విమర్శలు చేశాడు. “పహల్గామ్ ఉగ్రదాడికి నన్ను మాస్టర్‌మైండ్ అనడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాను” అని కసూరి వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత బలగాల దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరు మీద పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్హాఅబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని కూడా ప్రకటించాడు. ఈ ర్యాలీలో పెద్దయెత్తున భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు, ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన హాఫీజ్ సయీద్ కుమారుడు, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాలుపంచుకున్నాడు. ఇతను కూడా తన ప్రసంగంలో భారత వ్యతిరేకతను రెచ్చగొట్టేలా మాట్లాడాడు. గతంలో లాహోర్‌లోని నేషనల్ అసెంబ్లీ 122వ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన తల్హా సయీద్, లష్కరే రాజకీయ విభాగమైన పీఎంఎంఎల్ నిర్వహించే కార్యక్రమాల్లో తరచూ కనిపిస్తుంటాడు. పాకిస్థాన్‌లో లష్కరే తోయిబాపై అధికారికంగా నిషేధం అమల్లో ఉన్నప్పటికీ ఆ సంస్థ పీఎంఎంఎల్ అనే ముసుగులో తన కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తోంది.

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. “గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం” అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో “మేకిన్ ఇండియా” కార్యక్రమం ప్రాముఖ్యతను “ఆపరేషన్ సిందూర్” నిరూపించిందని ఆయన తెలిపారు. “మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం,” అని మంత్రి వివరించారు. “ఆపరేషన్ సిందూర్” సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. “శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం” అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

## బొగత వాటర్ ఫాల్స్‌కు పోటెత్తిన పర్యాటకులు

**మొదటిపేజీ తరువాయి** ములుగు జిల్లా వాజేడు మండలం చేకుపల్లి సమీపం లోని బోగత జలపాతాలు ప్రస్తుతం చూడడానికి కన్నుల విందుగా కనిపిస్తున్నాయి.. ఎంత దూరం ప్రయాణం చేసినా ఈ జలపాతాలు కంటపడితే చాలు ఆ అలసట మరిచిపోయి తన్మయత్వంతో ఉప్పొంగిపోయేలా చేస్తున్నాయి.. బోగత జలపాతాలు సందర్శనకు వచ్చే జనం తనివితీరా ఎంజాయ్ చేస్తున్నారు.

## చంద్రబాబు పాలనపై విడదల రజని ఫైర్

**మొదటిపేజీ తరువాయి** సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని మాజీ మంత్రి విడదల రజని తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని, ప్రస్తుత చంద్రబాబు పాలనలో ప్రజల ఆశలు అడియాశలయ్యాయని విడదల రజని అన్నారు. “పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోంది? ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు సకాలంలో విడుదల కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను ఇలా పీడించడం తగదు” అని ఆమె వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలనలో రైతులు నిరసన బాట పట్టారని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఊసే లేదని రజని ఆరోపించారు. “ఆర్థిక అభివృద్ధి పేరుతో మీ మనుషులకు మేలు చేస్తున్నారు తప్ప, పేదలకు సంక్షేమం అందించాలన్న ఆలోచన చంద్రబాబుకు లేదు. ఇప్పుడు ఏ పథకం గురించి అడిగినా పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) పద్ధతి అంటున్నారంటూ” ఆమె మండిపడ్డారు. జగన్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 17 కొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, వైద్య విద్యార్థుల ఆశలను నెరవేర్చాలని చూశారని రజని గుర్తుచేశారు.

# బెంగాల్‌లో అరాచకం రాజ్యమేలుతోంది

**మొదటిపేజీ తరువాయి** మోదీ శంకుస్థాపన చేశారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధి లేకుండా అభివృద్ధి చెందిన భారతదేశం కల సాధ్యం కాదని ప్రధాని మోదీ అన్నారు. ఈ సందర్భంగా మమత సర్కార్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు ప్రధాని మోదీ. రాష్ట్రంలో అరాచకం రాజ్యం మేలుతోందని, దీనికి ముర్షిదాబాద్ అల్లర్లు నిదర్శనమన్నారు. తృణమూల్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. వేలాదిమంది టీచర్లకు మమత అన్యాయం చేశారన్నారు. బెంగాల్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ప్రతి సమస్యకు కోర్టులే పరిష్కారం చూపించాల్సిన పరిస్థితి ఉందన్నారు. నేడు దేశంలో 31 కోట్లకు పైగా ఎల్‌పిజి కనెక్షన్లు ఉన్నాయని ఆయన అన్నారు. 2014 కి ముందు, 14 కోట్ల కంటే తక్కువ కనెక్షన్లు ఉండేవి. నేడు ప్రతి గ్రామంలో గ్యాస్ కనెక్షన్ ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఉర్జా గంగా గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్ట్ గురించి మీ అందరికీ తెలుసునని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టు గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. ఈ విధానం ప్రకారం,



తూర్పు భారతదేశానికి గ్యాస్ పైప్‌లైన్ అనుసంధానించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలన్నీ కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తున్నాయి. దీని వల్ల గ్యాస్ ఆధారిత పరిశ్రమలు కూడా ఊతం పొందాయి. ఇప్పుడు మనం చౌకగా, శుభ్రంగా, అందరికీ సులభంగా లభించే భారతదేశం వైపు అడుగులు వేస్తున్నామన్నారు.

# రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువుల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి** అందుకోసం దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. గురువారం విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపోస్ మిషన్‌తోపాటు ఎలక్ట్రానిక్ కాటా పని తీరును మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు ఆ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గతంలో రేషన్ వస్తువులను ఉదయం 8 నుంచి 12 గంటలు, సాయంత్రం 4 నుంచి 8 గంటల మధ్య పంపిణీ జరిగేదన్నారు. ఇలా గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసిందంటూ ఆయన విమర్శించారు. దీని వల్ల రూ. వేల కోట్లు దుర్వినియోగం అయ్యేలా చేశారంటూ గత ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రేషన్ పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఈకేవైసీ 96 శాతం మేర పూర్తి చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని ఆయన



పేర్కొన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి తమ ప్రభుత్వం స్వస్తి పలికామన్నారు.

# సిట్ కస్టడీపై నేడు కోర్టు నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** పూర్తయ్యాయి. దీంతో ఆ రోజు సాయంత్రం తీర్పు వెలువరిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. కానీ ఈ సిట్ వేసిన పిటిషన్‌పై మే 29వ తేదీన తీర్పు వెలువరిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ రోజు వీరిని సిట్ అధికారుల కస్టడీపై కోర్టు తీర్పు ఇవ్వనుంది. జగన్ ప్రభుత్వ హయాంలో పాత బ్రాండ్లను పక్కన పెట్టి.. జే బ్రాండ్లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో ఈ మద్యం తాగి చాలా మంది అనారోగ్యం పాలైయ్యారు. అంతేకాదు..వందలాది మంది మరణించారు. అదీకాక ఈ మద్యం విక్రయాలన్నీ ఆన్‌లైన్ చెల్లింపుల్లో కాకుండా.. నగదు రూపంలో జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ మద్యం తయారీ, విక్రయాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ఈ మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయిస్తామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.

## మానవత్వం చాటుకున్న జగన్

**మొదటిపేజీ తరువాయి** చేర్పించి, అవసరమైన వైద్య సహాయం అందించే బాధ్యతను ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌కు ఆయన అప్పగించారు. ఆయన వెంటనే అటుగా వెళుతున్న ఒక ప్రైవేట్ అంబులెన్స్‌ను ఆపి, దానిలో వృద్ధురాలిని విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలికి వైద్య సేవలు అందేవరకు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ అక్కడే ఉండి పర్యవేక్షించారు. ఈ ఘటనతో జగన్మోహన్ రెడ్డి చూపిన చొరవ, మానవత్వం పట్ల పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

## నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తాం

చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే అకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలని పవన్ కళ్యాణ్ చెప్పారు.

## వల్లభనేని వంశీకి కోర్టులో ఊరటతో పాటు ఎదురుదెబ్బ

**మొదటిపేజీ తరువాయి** అంగీకరించలేదు. అయితే, ఇదే కేసులో వంశీకి విధించిన రిమాండ్ నేటితో ముగియడంతో, పోలీసులు ఆయనను వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం వంశీకి జూన్ 12 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వంశీ నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి వంశీ ముఖ్య అనుచరుడిగా భావిస్తున్న ఓలుపల్లి మోహన్ రంగాను రెండు రోజుల పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో పోలీసులు రంగాను విజయవాడ జిల్లా జైలు నుంచి గన్నవరం ఆసుపత్రికి తరలించి, వైద్య పరీక్షల అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తున్నారు.

# వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది

**మొదటిపేజీ తరువాయి** అయినా వెనక్కు తగ్గేదేలేదని అన్నారు. వైసీపీ హయాంలో జే బ్రాండ్ మద్యంతో 30 వేలమందిని చంపేశారని మండిపడ్డారు. నకిలీ మద్యంతో వేలకోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ఏర్పడిందని అన్నారు. అందరం జెండా, ఎజెండా పక్కన పెట్టి పనిచేశామని గుర్తుచేశారు. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటూ సాగుతున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

– టీడీపీలో కార్యకర్తే అధినేత..

‘రానున్న జూన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి టీచర్ల నియామకం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. టీడీపీలో కార్యకర్తే అధినేత. కోటిమందికి పైగా సభ్యత్వం పసుపు జెండా పవర్. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాం. పనిచేసే ప్రతి కార్యకర్తను ప్రోత్సహిస్తాం. ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అభివృద్ధి వికేంద్రీకరణ మన ఎజెండా. కూటమి ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. ప్రజలను జగన్ ఏనాడైనా కలిశారా. సామాన్యులకు ఇప్పటికీ తాడేపల్లి తలుపులు తెరుచుకోవు. 151 సీట్ల నుంచి 11కి ఎందుకు పడిపోయారో ఆలోచించుకోవాలి. అధికారంలో ఉన్నామన్న అహంకారం ఎప్పుడూ ఉండకూడదు.. ఎంత ఎత్తుకు ఎదిగినా నేలపైనే నిలబడాలి. తల్లి, చెల్లిని మెడపట్టి గెంటేసింది ఎవరు. బాబాయ్‌ను చంపేసిందెవరు. జే బ్రాండ్ మద్యం తీసుకొచ్చిందెవరు. ఎర్ర బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు. రెడ్‌బుక్ రెడ్‌బుక్ అంటూ ఎందుకయ్యా ఏడుస్తున్నారు... రెడ్‌బుక్ చూసి వణికిపోతున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారో.. వారి కోసమే రెడ్‌బుక్ అని చెప్పా. రెడ్‌బుక్‌ను చూసి ఒకరికి గుండెపోటు వచ్చింది.. మరొకరు బాత్‌రూమ్‌లో పడి చేయి విరగ్గొట్టుకున్నారు.. ఇంకో వ్యక్తి ఏమయ్యారో మీకందరికీ తెలుసు’ అని లోకేష్ పేర్కొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## యోగాతో మానసిక ప్రశాంతత



**-నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు అన్నారు. గురువారం ఖానా-ఖజానా వద్ద స్ట్రీట్ యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, కోచ్లు అక్షర, మునిస్వామి, జిల్లా యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.


## రవీంద్ర విద్యాసంస్థల్లో మెగా మాస్ యోగ శిక్షణ

మన గళం,కర్నూలు అబ్బాస్ నగర్ : జిల్లా కలెక్టర్ ఎస్.రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ నవ్యల ఆదేశాల మేరకు గురువారం మెగా మాస్ యోగ శిక్షణ కార్యక్రమం జరిగింది. నగరంలోని స్థానిక అబ్బాస్ నగర్ లో ఉన్న రవీంద్ర విద్యా సంస్థల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల దాకా కల్లూరు మండల అభివృద్ధి అధికారి,మండల యోగ కమిటీ చైర్మన్ జీఎన్ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాసర రెడ్డి ,సీ.ఈ.వో. సెట్కూరు మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ , డిపిఓ భాస్కర్ ,కర్నూలు డి ఎల్ డి ఓ రమణారెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో నగేష్ ,మండల పరిషత్ పరిపాలన అధికారి నాగరాజు,, మండల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ,మండల విద్యాధికారి శ్రీనివాసులు గారు ,ఇతర మండల స్థాయి అధికారులు, కల్లూరు ఆయుష్ డాక్టర్ రజాక్ ,మండల యోగ శిక్షకులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా..బి.హైమావతి

మన గళం,కర్నూలు పాతబస్తీ : కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలి బి హైమావతిని నియమించారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ బొగ్గుల హైమావతిని కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించారు. హైమావతి గారికి మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ,, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష,, అనంత రత్నం మాదిగ లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నన్ను మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినందుకు అధిష్టానం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేయుచున్నానని, చాలా గౌరవంగా ఉన్నదని,కావున పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, మహిళా కాంగ్రెస్ ఏ లలితమ్మ, సి స్వప్న ఎస్ సలోమి, సి మాణిక్యమ్మ, రాజేశ్వరి, మల్లికా, దివ్య, తదితరులు పాల్గొన్నారు.





## మర్యాదపూర్వక భేటీ



మన గళం,కర్నూలు రూరల్ : వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని ఓర్వకల్లు మండల పార్టీ కమిటీ సెక్రటరీగా నియమితులైన జి.మధన్ మోహన్,ఓర్వకల్లు మండల పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన పొట్టి శరత్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జరిగిన ఈ భేటీలో వారు నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి కి పూల బొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు వెంగన్న,, కొండ వెంగన్న ,వైకాపా రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ తిప్పాయపల్లే హరినాథ్ రెడ్డి , నాగ తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించకపోతే ఆర్. డబ్ల్యూ. ఎస్. ఎస్.ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తాం



**- డివైఎఫ్ఐ నేతల హెచ్చరిక**

మన గళం,కర్నూలు రూరల్ : తాగునీటి సమస్య పరిష్కారం చేయకపోతే ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ లు హెచ్చరించారు. గురువారం గ్రామీణ నీటి సరఫరా,పారిశుద్ధ్య శాఖ డిఈ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులకు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలు నుండి తాగునీటితో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయడం ద్వారా మా సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది అని, శాసనసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఓట్లు వేశారని తెలియచేశారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తవుతున్న ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఉల్చాల గ్రామంలో పది రోజులు 20 రోజులు నెల రోజుల కొకసారిమంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయకపోతే గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ సుపరిండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా దగ్గరికి వచ్చిన డిఈ అమల ఏఈ రంగస్వామి గార్లు ఈరోజు సాయంత్రం లోగా చిన్న చిన్న సమస్యలు పరిష్కారం చేసి రేపటిలోగా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ గ్రామ కార్యదర్శి హరి కిషన్ రెడ్డి గ్రామ నాయకులు అంజి,రాము రఘువరన్ విశ్వనాథ్ గోవర్ధన్ హరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న జిల్లా నేతలు



మన గళం,కర్నూలు సిటి : కడప జిల్లా పబ్బాపురం లో గురువారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు 2025 భారీ బహిరంగ సభలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కా రెడ్డి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నేత ప్యాలకుర్తి తిక్కా రెడ్డి, శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ( కొడుమూరు) బి. వీ. జయ నాగేశ్వర రెడ్డి ( ఎమ్మిగనూరు) నియోజకవర్గ ఇంచార్జి కె. మీనాక్షి నాయుడు (ఆదోని), బి. వీరభద్ర గౌడ్ (ఆలూరు),ఎన్. రాఘవేంద్ర రెడ్డి, కె. డి సి సి బి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, డి సి ఎం ఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుని కలిశారు.

## జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడిఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు..సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు. అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబంపై దాడి

- బాధిత మహిళలకు శక్తి పోలీసు మహిళల భద్రత.
- వాట్సాప్ నెంబర్ 79934 85111 కు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన పోలీస్
- దాడి చేసిన ఉన్మాదిని అరెస్టు చేయండి.
- కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.డి.ఆనంద్ బాబు

మన గళం,కల్లూరు అర్బన్ 29 వ వార్డు 73వ సచివాలయం పరిధిలో సూర్యనారాయణ దేవాలయం వెనక ఉన్న బాలాజీ నగర్ లో బుధవారం సాయంత్రం ఇంటి నెంబర్ 81/337 లోకివెళ్లి బాలికల పైన, మహిళ పైన విచక్షణ రహితంగా అసభ్యంగా ప్రవర్తించిన తాగుబోతు పెద్ద వీరన్న ఏ పెద్ద వీరారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, నగర కార్యదర్శి యం భాస్కర్ డిమాండ్ చేశారు. తాగి ఇంటి ముందుకొచ్చి బట్టలిప్పుకొని అసభ్యంగా మాట్లాడడంతో పాటు ఇంట్లోకి వెళ్లి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈరన్నపై ఫోక్సో చట్టాన్ని నమోదు చేయాలని వారు కోరారు. రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత కోసం పోలీసు విభాగం వారు “శక్తి” పేరుతో 79934 85111 అనే వాట్సాప్ నెంబర్ ను అందుబాటు లో కి వచ్చిందని. ఆ నెంబర్ ద్వారా వెంటనే స్పందించిన శక్తి టీమ్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని దళిత కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు కోరారు.

# మేయర్ తో భేటీ



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్యను నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి కలిశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన గురువారం మేయర్ బి.వై.రామయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఉగ్రవాదాన్ని ప్రతిఘటిస్తాం- మతసామరస్యాన్ని కాపాడుకుందాం




మన గళం,కర్నూలు సిటి : కర్నూలు. ఉగ్రవాదాన్ని తరిమేద్దాం మతసామరస్యాన్ని కాపాడుకుందాం అని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ నుండి అంబేద్కర్ సర్కిల్ (పాత బస్టాండ్) వరకు సమైక్యత యాత్ర నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షత వహించిగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం ఉగ్రదాడుల తరువాత మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా నరేంద్ర మోడీ ఆయన అనుచర గణం ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగిన సందర్భంగా ఉగ్రవాదాన్ని అణిచివేస్తామని డాంబికాలు పలికిన నరేంద్ర మోడీ ఒక్క టెర్రరిస్టును కూడా సజీవంగా పట్టుకోలేదని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి అఖిలపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినప్పటికీ బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మైనార్టీలపై వ్యతిరేకతను నూరిపోస్తుందని దాని పర్యవసరంగా ఇటీవల కాలంలో ముస్లింలపై 100కు పైగా దాడులు జరిగాయని తెలియజేశారు. ఉగ్రవాదులు పెహల్గాంలోకి ఎలా వచ్చారో బిజెపి ప్రభుత్వం బయట పెట్టకపోగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసిన సోఫియా ఖురేషిని ఉగ్రవాదుల సోదరిగా బిజెపి నాయకులు వర్ణించడం అత్యంత దారుణ మైన విషయమని విచారం వ్యక్తం చేశారు. ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఎన్నికలు వస్తే పాకిస్తాన్పై ఇలాంటి దాడులకు దిగడం బిజెపికి కొత్తేమీ కాదని తెలిపారు. బిజెపి మూడుసార్లు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ దేశంలో అప్పులు పెరిగాయి తప్ప చిన్న పరిశ్రమ కూడా తీసుకు రాలేదని ఏమాత్రం అభివృద్ధికి ఈ దేశం నోచుకోలేదని కేవలం మతపరమైనటువంటి అజెండాతో బిజెపి కాలం గడుపుతుందని దుయ్యబట్టారు. పేహల్గాం దాడుల తర్వాత అఖిలపక్ష పార్టీల మీటింగ్ ఏర్పాటు చేసి పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల తర్వాత ట్రంప్ మాటలకు విలువిచ్చి యుద్ధం విరమించడం అఖిలపక్ష పార్టీలను అవమానించడమేనని బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా బిజెపి వైఖరి ఉందని, దానికి చక్కటి ఉదాహరణ భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో జరిగిన రైతాంగ పోరాటాలను అణిచివేయడం, కార్మిక చట్టాలను రూపుమాపి లేబర్ కోడ్లు తీసుకుని రావడమే నని చెప్పుకోవచ్చని తెలియజేశారు. ఈ దేశంలో ఉండే ఖనిజ సంపాదన ఆదానే అంబానీలకు దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార పేరుతో ఆదివాసీలను, నక్సలైట్లను చంపి అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకేనని విమర్శించారు. బిజెపి హయాంలో అభివృద్ధికి నోచుకోని ఈ దేశం ఏమైపోతుందోనని ఆలోచిస్తున్న తరుణంలో అభ్యుదయ వాదుల పైన (కల్బుర్గి, ప్రొఫెసర్ సాయిబాబా)రచయితలపైన దాడులు చేసి చంపడమే కాక జైలలో నిర్బంధిస్తున్నారని తెలియజేశారు. ఈ దేశ సౌభ్రాతుత్వాన్ని, సార్వభౌమాధికారాన్ని, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలందరూ ఏకమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు మాట్లాడుతూ ఉగ్రవాదం అంతం ఏమో కానీ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని బిజెపి ప్రభుత్వంపై చలోక్తులు విసిరాడు. దండకారణ్యంలో ఆపరేషన్ కగారి పేరుతో ఉద్యమకారులను ఆదివాసీలను చంపి సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపికి తగిన గుణపాఠం ఈ దేశ ప్రజలు చెప్తారని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం జనసేన పార్టీలు బిజెపితో అంట కాగితే వీరికి పుట్టగతులు ఉండవని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏమి మాట్లాడతాడో అతనికి అర్థం కావడం లేదని సనాతన ధర్మం పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టి రాష్ట్ర ప్రజలను అశాంతికి గురి చేస్తున్నారని, మతసామరస్యాన్ని కాపాడడంలో చేయి చేయి కలపకపోతే చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి ప్రజలుతగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, కెవి .నారాయణ, ఎండి. ఆనంద్ బాబు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. విజయ, సి .గురు శేఖర్, యన్.అలివేలమ్మ, కె.అరుణమ్మ,వై.నగేష్,అబ్దుల్లా,రాఘవేంద్ర, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు షరీఫ్, రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, సిహెచ్. సాయి బాబా, కె.సుధాకరప్ప,అర్.నరసిహులు,కె.ప్రభాకర్, నాగస్వాములు జయమ్మ,శ్యామలమ్మ,వేణి,ఎస్ఏ. సుభాన్, కెవిపిఎస్ నగర నాయకులు రమణ, యం.భాస్కర్.జి.యేసు,ఉశేన్ బాషా, శేషాద్రి,వి.శంకర్,జనార్ధన్, సి.శ్రీనివాసులుప్రజానాట్యమండలి జిల్లా నాయకులు రాజు, చిట్టెమ్మ, లోకేష్,సుంకన్న, బతుకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ తేజకు అభినందనలు తెలిపిన మంత్రి బిసి .





మన గళం కోయిలకుంట్ల : నంద్యాల జిల్లా కోయిలకుంట్ల పట్టణంకు చెందిన జర్నలిస్టు రమణ కుమారుడు జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్ పోటీలలో అద్భుత ప్రతిభను కనబరిచి బంగారు పతకం గెలుచుకున్న శుభ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం అభినందనలు తెలియజేశారు. మొహన్ తేజ బాక్సింగ్లో జాతీయస్థాయి ఛాంపియన్షిప్ గెలవడం బనగానపల్లెతో పాటు మనందరికీ గర్వకారణమనీ , భవిష్యత్తులో మరింత కష్టపడి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ట తెచ్చుకొని మన ప్రాంతానికి బాక్సింగ్లో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి బిసి జనార్ధన రెడ్డి తెలిపారు.

# వెండి బిస్కెట్లు విరాళం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (28.05.2025) రాత్రి శ్రీ యు. లోకమూర్తి, జగలూరు, దావణగిరి జిల్లా కర్ణాటక వారు 10 వెండి బిస్కెట్లను విరాళంగా దేవస్థానమునకు సమర్పించారు. ఈ మొత్తం వెండి బిస్కెట్ల బరువు 5 . వీటిని దాత శ్రీ యు. లోకమూర్తి తన ధర్మపత్ని శ్రీమతి జయమ్మ పేరు మీద అందజేశారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని శ్రీ అమ్మవారి ఉప ప్రధానార్చకులు విజయకుమారస్వామి, పర్యవేక్షకులు ఎం. రవికుమార్, అమ్మవారి ఆలయ ఇన్స్పెక్టర్ రామానాయుడు, జూనియర్ అసిస్టెంట్ ఎం.సావిత్రికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# విశేషపూజలు







మనగళం శ్రీశైలం : ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు (29.05.2025) స్వర్ణరధారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను జరిపించబడ్డాయి. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. ఈ ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. కాగా వర్షం కారణంగా స్వర్ణరథోత్సవం నిలుపుదల చేయడబడింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందు మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. పూజాదికాలలో సహాయ కమీషనర్ ఇ.చంద్రశేఖరరెడ్డి, స్వామివార్ల ప్రధానార్చకులు కె. శివప్రసాదస్వామి, అర్చకస్వాములు, వేదపండితులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

నేతల మాటలు.. రగిలిన మంటలు

బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది.

విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాదని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది.

మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

## జీతాలు పెంచాలని మున్సిపల్ కార్మికుల ఆందోళన



మన గళం డోన్ మున్సిపాలిటీలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఆధ్వర్యంలో జీతాలు పెంచాలని డోన్ మున్సిపాలిటీ కార్యాలయం నందు కార్మికులు నిరసన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ గారు అబ్బాస్ గారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న కార్మికులకు చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలు కొనసాగిస్తున్నారని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కార్మికుల సమస్యలను నెరవేరేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వానికి కొనియాడారు డోన్ మున్సిపల్ మేనేజర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక వినతిపత్రం సమర్పించడం జరిగినది.. కార్మికుల డిమాండ్ 1. టెక్నికల్ కార్మికులకు 29,200 రూపాయల జీతాలు ఇవ్వాలని మరియు నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 రూపాయల జీతాలు ఇవ్వాలని 2. 15 సంవత్సరాల పైబడిన కార్మికులకు రెగ్యులర్ చేయాలని 3. 55 ఆదివారములు 17 దేశ జాతీయ రాష్ట్ర పండగల 72 రోజులు సెలవులోనైనా ప్రకటించాలని లేదా వేతన విధానాలైన ప్రకటించాలని 4. విధి నిర్వహణలో చనిపోయిన కార్మికునికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని అలాగే అంగవైకల్యం పొందిన కార్మికునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కుటుంబంలో ఎవరికో ఒకరికి ఉద్యోగం కల్పించాలని 5. సీనియార్టీ ప్రతిపాదన జీతాలు పెంచాలి 6. హెచ్ ఆర్ ఏ పాలసీని అమలు చేయాలి 7. మున్సిపల్ కార్మికులకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని ఒక వినతి పత్రము మున్సిపల్ మేనేజర్ గారికి అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హరి గారు




నాయకులు సంజీవుడు అజయ్ గౌస్ చంద్ర తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొనడం జరిగినది

## బాబురావు మృతి తీరని లోటు

- డ్రైవర్ల సంఘానికి తాను చేసిన సేవలు ఎనలేనివి
- ఆయన ఆత్మకు శాంతిని చేకూరాలి
- అఖిల భారత ప్రభుత్వ డ్రైవర్ల కాన్ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు
- బాబురావు పార్థివదేహాన్ని సందర్శించి. నివాళులర్పించిన..సంఘం ప్రతినిధి బృందం



(మన గళం న్యూస్ నెట్ వర్క్) : ఏ.పి.ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు బోరుగడ్డ బాబురావు మృతి తమ సంఘానికి ఎన్నటికీ తీరని లోటని అఖిల భారత ప్రభుత్వ డ్రైవర్ల కాన్ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన తమ సంఘం ప్రతినిధి బృందం తో కలిసి, బాబురావు పార్థవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంకు వెళ్లి,తిరిగి వస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై బాబురావు బుధవారం మార్గమధ్యంలోనే మృతి చెందారన్న వార్త తమను ఎంతగానో కలచివేసిందన్నారు. బాబురావుతో తనకు ఎన్నో ఏళ్లుగా సాన్నిహిత్యం ఉందన్నారు. మృధు స్వభావిగా, స్నేహశీలిగా ఉండే బాబురావు డ్రైవర్ల సంఘానికి, ఆ సంఘ సభ్యుల శ్రేయస్సుకు చేసిన సేవలు ఎనలేనివన్నారు. అలాంటి సన్నిహితుడు బాబురావు మృతి కేవలం సంఘ పరంగానే కాకుండా, తనకు వ్యక్తిగతంగా కూడానూ...తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాబురావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బాబురావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. బాబురావు కుటుంబానికి సంఘ పరంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ అన్ని విధాలుగా అండగ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు గుంటూరు జిల్లా డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధి జి.బాలకిషోర్, నాయకులు కె.సాంబయ్య, వై.వెంకటేశ్వర రెడ్డి, కైలాష్, వెంకటేష్,డ్రైవర్ కలెక్టర్, డ్రైవర్ బాపట్ల వెంకట్ డిఆర్ఓ డ్రైవర్ వలి, డిఆర్ఓ డ్రైవర్ నాగరాజు,ఎస్.ఎండి.గౌస్,తదితరులున్నారు.



## మే 29 న స్వర్ణరథోత్సవం



మనగళం శ్రీశైలం : లోక కళ్యాణార్థం ప్రతీ మాసములో ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీ స్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం జరిపించబడుతోంది. కాగా ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకుని రేపు (29.05.2025) ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి నందిమండపం నుంచి గంగాధర మండపం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగునున్నది ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడుతాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడుతుంది. కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని కోరుచున్నాము.



# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు. అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



- జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## సినిమా థియేటర్లలో అధికారుల తనిఖీలు



మన గళం,కల్లూరు : నగరంలోని సినిమా థియేటర్లలో రెవెన్యూ అధికారుల తనిఖీలు జరిగాయి. తాజాగా నగరంలోని స్థానిక బంగారుపేట సమీపంలోని ఆనంద్ సినీ కాంప్లెక్స్ ను కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కాంప్లెక్స్ లో ఉన్న 1,2,3,4,5,6 స్క్రీన్లలో ఎలక్ట్రికల్,ఫైర్ ఫిట్ నెస్, పారిశుధ్యం,తినుబండారాల ధరల పట్టిక,తదితర అంశాలు సక్రమంగా ఉన్నయా ? లేవా ? అని వారు పరిశీలించారు. అయితే అన్ని అంశాలు సక్రమంగానే ఉన్నప్పటికీ ఆ కాంప్లెక్స్ లో వాహనాల పార్కింగ్ సక్రమంగా లేనట్లు అధికారులు గుర్తించారు.

# సారా రహిత గ్రామాలు మార్చడమే ప్రభుత్వ ఉద్దేశం... ఏ ఈ స్ రాముడు.

మన గళం అవుకు : సారా రహిత గ్రామాలుగా మార్చుడమే ప్రభుత్వ ఉద్దేశం అని ఏ ఈ స్ రాముడు గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే అసిస్టెంట్ కమిషనర్ నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అవుకు మండలం కొండమ నాయనా పల్లె , పిక్కలపల్లి తండాలో గురువారం దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో పిక్కలపల్లి నందు 800 లీటర్లకు సారాకి పనికివచ్చు బెల్లముటను మరియు కొండమనయన పల్లి నందు జగ్గారెడ్డి స్వామి నందు 800 లీటర్ల ఎఫ్ జె వాష్ మరియు 10 లీటర్ల సారాని మరియు చెన్నారెడ్డి చెరువు వద్ద 1300 లీటర్ల బెల్లం వుతాను కనుగొని నాశనం జరిగింది. మన్నే నాయక్ తాండ నందు 400 లీటర్ల బెల్లం వుటను ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులయందు అసిస్టెంట్ ఏన్ఫోర్స్మెంట్ టీం ఏస్. కృష్ణ సి ఐ,వారి సిబ్బంది, రమేష్ బాబు , వారి సిబ్బంది, నంద్యాల , వారీ సిబ్బంది, కోవెలకుంట్ల వారి సిబ్బంది ఈ దాడులలో పాల్గొన్నారు.




## మహానాడుకు తరలి వెళ్ళిన సుంకేసుల టిడిపి నాయకులు...



మన గళం అవుకు : కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నంద్యాల జిల్లా అవుకు మండలం సుంకేసుల గ్రామం నుండి టీడీపీ శ్రేణులు కైప చంద్ర శేఖర్ రెడ్డి,మంచాల ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కైప చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన సేవలను మరవలేవని తెలిపారు. అందుకే ప్రజలు అంత మంది మహానాడుకు తరలి వెళ్తున్నారు అని అన్నారు.చంద్ర శేఖర్ రెడ్డి వెంట సుంకేసుల తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు వెళ్ళారు.

# ఆలయ ప్రాంగణములోని



మనగళం శ్రీశైలం : వీరభద్రస్వామికి విశేష పూజలు లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.05.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (29.05.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని



శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఫైనల్ బెర్త్ ఎవరికో..?



మన గళం ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపీఎల్)లో లీగ్ దశ పోటీలు ముగిసాయి. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ.. పంజాబ్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఈసారి టాప్-2 బెర్త్‌ల్లో నిలిచాయి. భారీ అంచనాలతో బరిలోకి దిగిన డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ఈసారి ప్లే-ఆఫ్స్‌కు చేరడంలో విఫలమయ్యాయి. ఈ క్రమంలో గురువారం జరిగే ప్లే-ఆఫ్స్‌లో పంజాబ్, బెంగళూరు జట్లు ఫైనల్ బెర్త్ కోసం అమీ తుమీ తేల్చుకోనున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచి జట్ల మధ్య క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. ఐపిఎల్ చరిత్రలో ఆర్సీబీ ప్లే-ఆఫ్స్‌కు చేరడం ఇది పదోసారి. బెంగళూరు జట్టు మూడుసార్లు(2009, 2011, 2016) ఫైనల్‌కు చేరినా.. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. ఐపిఎల్ చరిత్రలో 15 ప్లే-ఆఫ్స మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ.. ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి, పదింట ఓడింది. ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీని అత్యంత దురదృష్టమైన జట్టు అని అంటారు. లీగ్ దశలో చెలరేగి ఆడే ఈ జట్టు నాకౌట్ మ్యాచ్‌లు వచ్చే సరికి ధలా౼పడిపోతుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా కనిపిస్తుంది. ఆర్సీబీ ఈ సీజన్‌లో చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇందుకు లక్నోతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్ నిదర్శనం. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లి, సాల్ట్, లివింగ్‌స్టోన్, జితేశ్ శర్మ, షెఫర్డ్, మయాంక్ అగర్వాల్ అద్భుత ఫామ్‌లో ఉన్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ జట్టు లక్నోపై నాలుగు వికెట్లు కోల్పోయినా ఏ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా అబ్బురపడే విజయం సాధించింది. ఇక పంజాబ్ కింగ్స్‌ను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఆ జట్టు లీగ్‌లో ఆడిన 14 మ్యాచుల్లో ఏకంగా 9మ్యాచుల్లో విజయాలను నమోదుచేసుకుంది. ఢిల్లీతో మ్యాచ్ రద్దు కావడంతో ఒక పాయింట్ దక్కింది. ఇక లీగ్ దశలో బెంగళూరుపై 5వికెట్ల తేడాతో విజయం సాధించిన ఘన పంజాబ్‌దే. ఇక చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ఏకంగా ఐదుసార్లు ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసి గ్రూప్ టాపర్‌గా నిలిచింది. అత్యధిక ధరకు పంజాబ్ చెంతకు చేరిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. యువ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్ సిమ్రన్, ఇంగ్లిస్, శశాంక్ సింగ్, స్టొయినీస్, జాన్సెన్‌ను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ క్రమంలో పంజాబ్-బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలి క్వాలిఫయర్ మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయ

# మూడోరౌండ్‌కు పోలిని, జంగ్



మన గళం ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి ఇటలీకి చెందిన 4వ సీడ్ జాస్మినే పోలిని, చైనాకు చెందిన 8వ సీడ్ జంగ్ క్విన్‌వెన్ దూసుకెళ్లారు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 2024 ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్ పోలిని 6-3, 6-3తో ఆస్ట్రేలియాకు చెందిన అజ్లా టోమ్జానోవిక్‌ను చిత్తుచేసింది. మూడోరౌంఐడ్‌లో పోలిని ఉక్రెయిన్‌కు చెందిన యూలియా లేదా రష్యాకు చెందిన పొటోపోవా మ్యాచ్ విజేతతో తలపడనుంది. పారిస్ ఒలింపిక్ ఛాంపియన్, చైనాకు చెందిన జంక్ క్విన్‌వెన్ 6-2, 6-3తో అన్‌సీడెడ్, కొలంబియాకు చెందిన అరాంగోపై వరుససెట్లలో విజయం సాధించింది. ఇతర పోటీల్లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్, 22వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన టూసన్, 13వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్విటోలినా 7-6(7-4), 7-5తో బోండార్(హంగేరీ)పై విజయం సాధించి మూడోరౌండ్‌కు చేరారు. మరో పోటీలో 18వ సీడ్ వేకిక్(క్రొయేషియా), 14వ సీడ్ ముఛోవా(చెక్ రిపబ్లిక్) అన్‌సీడెడ్ క్రీడాకారిణుల చేతిలో ఓటమిపాలయ్యారు. వేకిక్ 2-6, 6-4, 6-7(3-10)తో పెరా(అమెరికా), ముఛోవా 3-6, 6-2, 1-6తో పెర్స్(అమెరికా) చేతుల్లో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల సింగిల్స్‌లో 2వ సీడ్, కార్లోస్ అల్కరాజ్, 9వ సీడ్, ఇటలీకి చెందిన మసెట్టి ప్రత్యర్థులను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు. స్పెయిన్ యువ సంచలనం, 2024 టైటిల్ విజేత అల్కరాజ్ 6-1, 4-6, 6-1, 6-2తో ఫరోజోసన్(హంగేరీ)పై, మసెట్టి 6-4, 6-0. 6-4తో గాలన్(కొలంబియా)పై విజయం సాధించి మూడోరౌండ్‌కు చేరారు. మరో పోటీలో 7వ సీడ్ రూథ్(నార్వే) అనూహ్యంగా రెండోరౌండ్‌లో అన్‌సీడెడ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. హోరాహోరీ పోరులో రూథ్ 6-2తో తొలిసెట్ గెలిచినా.. ఆ తర్వాత 4-6, 1-6, 0-6తో మిగిలిన మూడు సెట్లను చేజార్చుకొన్నాడు. రూథ్‌పై పోర్చుగల్‌కు చెందిన బోర్జెస్ సంచలన విజయం నమోదు చేసుకొని మూడోరౌండ్‌కు చేరాడు.

# 400మీ. మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు టైటిల్




మన గళం ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో మన అథ్లెట్లు పతకాలు కొల్లగొడుతున్నారు. బుధవారం జరిగిన 4ఐ400మీ. మిక్స్‌డ్ రిలేలో భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఫైనల్లో భారత అథ్లెట్ల బృందం 3నిమిషాల 18:12సెకన్లలో గమ్యానికిచేరారు. రూపల్ చౌదరి, సంతోష్ కుమార్, తమిళరాసన్, విశాల్, శుభా వెంకటేశన్‌లతో కూడిన భారత బృందం బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. 2023లో తొలిసారి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న భారత బృందం.. 2019లో రజత పతకానికే పరిమితమైంది. చైనా (3:20.52సెకన్లు), శ్రీలంక (3:21.95సెకన్లు) రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నాయి. డెకథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్‌కు చేరిన ఎనిమిది మంది అథ్లెట్ల మధ్య జరిగిన పతక పోరులో తేజస్విన్ 7,618పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఫీ షియాంగ్(చైనా) 7,534పాయింట్లు స్వర్ణ పతకం సాధించగా.. జపాన్‌కు చెందిన కిసుకే ఒకోడా 7,602పాయింట్లు కాంస్య పతకం సాధించారు. మహిళల 400మీ. పరుగులో రూపల్ చౌదరి, 1500మీ. పరుగులో పూజ, పురుషుల ట్రిపుల్ జంప్‌లో ప్రవీన్ చిత్రవేల్ రజత పతకాలను సాధించారు. ఏకైక కాంస్య పతకాన్ని పురుషుల 1500మీ. పరుగులో యువాన్ షా సాధించాడు. రెండోరోజు భారత్‌కు ఆరు పతకాలు దక్కాయి. ఇందులో ఒక స్వర్ణ, నాలుగు రజత పతకంతోపాటు మరో కాంస్య పతకం దక్కింది. రెండోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ పతకాల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకింది.

# శిఖర్ ధావన్ ఎమోషనల్ మెసేజ్..

మన గళం శిఖర్ ధావన్, అయేషా ముఖర్జీల మధ్య 2023లో విడాకులు మంజూరయ్యాయి. విడాకుల సమయంలో ఢిల్లీ కోర్టు అయేషా చేసిన "మానసిక క్రూరత్వం" కారణంగా ధావన్‌కు విడాకులు ఇచ్చింది. అయితే, జొరావర్ కస్టడీ అయేషా వద్దనే ఉంది. ధావన్‌కు పరిమితమైన సందర్శన హక్కులు, వీడియో కాల్స్ ద్వారా సంభాషించే అవకాశం మాత్రమే లభించింది. భారత క్రికెటర్ శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి తరచుగా బహిరంగంగానే మాట్లాడుతుంటాడు. తన కుమారుడు జొరావర్‌తో దూరంగా ఉండటం వల్ల కలిగే మానసిక వేదనను ఆయన పలు సందర్భాల్లో పంచుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఒక పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, జొరావర్‌కు తండ్రిగా ఒక ముఖ్యమైన సందేశాన్ని అందించాడు. ఈ సందేశం ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. రానున్న 20 సంవత్సరాల తర్వాత జొరావర్ 31-32 ఏళ్ల వయసులో ఉంటాడని శిఖర్ ధావన్ ఆ పోడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. అప్పుడు తన కుమారుడికి తాను చెప్పదలుచుకున్న విషయం ఒక్కటే అని, అది "నువ్వు ఏది చేసినా సంతోషంగా ఉండు. సంతోషంగా ఉండటానికి మార్గం నీలోపల వెతుక్కోవడమే. నీ లోపల ఉన్న లోపాలను గుర్తించు, నీ బలాన్ని తెలుసుకో, వాటిని మెరుగుపరచుకో. అంతే, నువ్వు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను" అంటూ శిఖర్ ధావన్ తెలిపాడు. తన కుమారుడు జొరావర్ తనతో ఇప్పుడు మాట్లాడటం లేదని, అయితే తాను ఆధ్యాత్మికంగా అతనితో కనెక్ట్ అయి ఉన్నానని శిఖర్ ధావన్ గతంలో కూడా వెల్లడించాడు. తాను జొరావర్‌ను కౌగిలించుకుంటున్నట్లు, ప్రేమను పంచుకుంటున్నట్లు భావిస్తున్నానని ఆయన చెప్పుకొచ్చాడు. జొరావర్ తనతో ఉండాలనుకుంటే, తాను ఎప్పుడూ అతని కోసం ఉంటానని ధావన్ భావోద్వేగంగా తెలిపాడు. ఇది తండ్రిగా తన బాధ్యత అని ఆయన అన్నాడు. శిఖర్ ధావన్, అయేషా ముఖర్జీల మధ్య 2023లో విడాకులు మంజూరయ్యాయి. విడాకుల సమయంలో ఢిల్లీ కోర్టు అయేషా చేసిన "మానసిక క్రూరత్వం" కారణంగా ధావన్‌కు విడాకులు ఇచ్చింది. అయితే, జొరావర్ కస్టడీ అయేషా వద్దనే ఉంది. ధావన్‌కు పరిమితమైన సందర్శన హక్కులు, వీడియో కాల్స్ ద్వారా సంభాషించే అవకాశం మాత్రమే లభించింది. ఈ పరిమితుల కారణంగా, ధావన్ తన కుమారుడిని కలవడానికి, అతనితో మాట్లాడటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిలో శిఖర్ ధావన్ పడుతున్న బాధను అతని మాటలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. తన కుమారుడికి తండ్రి ప్రేమను పంచుకోవడానికి ఆయన తపిస్తున్న తీరు అందరినీ కదిలిస్తోంది. క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో అభిమానుల హృదయాలను గెలుచుకున్న ధావన్.. వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న ఈ సవాలును కూడా మానసిక ధైర్యంతో ఎదుర్కొంటున్నాడు. జొరావర్ ఎప్పటికీ తన గుండెల్లోనే ఉంటాడని, తన ప్రేమ ఎప్పుడూ తన కుమారుడికి ఉంటుందని శిఖర్ ధావన్ సందేశం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# భాజపా నాయకురాలు గొందిపల్లె మాలతికి ఘన సన్మానం

**- శాలువాతో సత్కరించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర**






(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : భాజపా నాయకురాలు గొందిపల్లె మాలతికి ఘన సన్మానం జరిగింది. గురువారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హీరా ఇన్ అధినేత, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర కర్నూలు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సెల్ మెంబర్ గా నూతనంగా నియమితురాలైన మాలతిని శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధిష్టానం పదవిలో నియమించిందని, ఆ పదవికే వన్నె తెచ్చేలా పని చేస్తానని, ఈ నేపధ్యంలో తనకు తగిన సహాయ, సహకారాలను అందజేయాలని నేత నగరూరు రాఘవేంద్రను కోరారు. అనంతరం తమ స్వగ్రామంలో జూన్ 3వ తేదీన జరుగనున్న జాతర మహోత్సవానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకుడు వేముల శివప్రసాద్, నాయకుడు గోపాల్,ఎర్రబురుజు ఎల్లమ్మ గుడి యువజన సంఘం నాయకుడు మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.05.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (28.05.2025) శ్రీ శారదా కళాక్షేత్రం, తూర్పుగోదావరి వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, లింగాష్టకం, జ్యోతిర్లింగాకారా, శివస్తుతి, దేవీస్తుతి, పార్వతీవల్లభాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు జ్ఞానశ్రీ, ప్రసన్న, ఆద్యశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# మళ్లీ తగ్గిన బంగారం ధర..

మన గళం పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. మన దేశంలో బంగారానికి ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే.. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ప్రత్యేక రోజులు ఇలా శుభకార్యం ఏదైనా సరే..చాలా మంది గోల్డ్ కొనుగోలు చేస్తుంటారు. అందుకే ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న రెండో దేశంగా భారత్ రికార్డులు సృష్టిస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి.. పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. భారతదేశం బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో తగ్గాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,747లు కాగా, అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.8,934లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,310లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.

# పెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి విత్తనాల నాణ్యతను పరిశీలించిన కోడుమూరు ఎంఏఓ





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి విత్తన దుకాణాలను, శ్రీరామ సీడ్స్, ఉరుకుంద ట్రేడర్స్, శ్రీ రామలింగేశ్వర పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణాలలో అమ్ముతున్నటువంటి విత్తనాలను కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ పరిశీలించడం జరిగినది వారికి ఇచ్చినటువంటి దుకాణా దారులకు సూచనలు అందించారు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వవలసిందిగా మరియు రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాల్సిందిగా పాలు తెలిపారు ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ అమ్మిన వారి దుకాణాలపై చర్యలు తీసుకొనబడును అని పేర్కొన్నారు రైతుల అడిగిన విత్తనం మాత్రమే ఇవ్వాలి అదనంగా వేరే కంపెనీల విత్తనాన్ని అంట కట్టరాదు అని తెలియజేశారు మండలంలో ప్రతి కంది సద్దలు కావాల్సిన మోతాదులో అన్ని దుకాణాల్లో ఉన్నందున రైతులు ఇబ్బంది పడాల్సిన పనిలేదని వారు తెలియజేశారు అలాగే మండలంలో ఎక్కడైనా లూజు పత్తి విత్తనాలు అమ్ముతుంటే వాటిని రైతులు తీసుకోవద్దని అలాగా అమ్ముతున్న వారిని గురించి సమాచారం ఇవ్వవలసిందిగా మండలంలోని రైతులందరికీ తెలియజేశారు. బిల్లు తీసుకొని రైతులకు పంట నమోదు కూడా చేయబడదు అని వారు ఈ సందర్భంగా మండలంలోని రైతులందరికీ తెలియజేశారు మండలంలోని రైతులకు విత్తనానికి అనువైన టైం చూసి విత్తనాలు విత్తుకోవాలని వారు తెలిపారు

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఆయా షాపు దుకాణ దారులు మురళి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310